జాబ్ మేళాకు భారీ స్పందన

విశాలాంధ్ర - శింగరాయకొండ : నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. మొత్తం 16 కంపెనీలు జాబ్‌మేళాలో తమ ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈజాబ్‌మేళాకు నియోజకవర్గంలోని 421మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 108 మందిని కంపెనీలు షార్ట్ లిస్ట్ చేశాయి. అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ అన్ని విద్యార్హతలు ఉన్న అభ్యర్థులకు ఉపాధి లభించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేయడంలో కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వనజ, వైస్‌ఎంపిపి రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు

అక్రమ మైనింగ్‌ను అడ్డుకున్న ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను ఎంఆర్‌పిఎస్ నాయకులు అడ్డుకుని విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించారు. గ్రామంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకంపై మండలస్థాయి అధికారులయిన తహసీల్దార్‌కు, డిటి, విఆర్‌వోలకు సమాచారం ఇచ్చినప్పటికీ ఏమాత్రం స్పందించలేదని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోటి ఆరోపించారు. ఈవిషయాన్ని మైనింగ్ ఎడికి ఫిర్యాదు చేయడం ఆయన వెంటనే గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి రావడంతో పాటు జెసిబి సీజ్ చేశారని కోటి మాదిగ తెలిపారు. గ్రావెల్ తవ్వకాల విషయంలో మండల అధికారుల నిర్లక్ష్యాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఆయన స్పష్టం చేశారు.

రేపు జిల్లాలో ఎంపీ మాగుంట పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఈనెల 4వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఒంగోలులో మినీ స్టేడియం దగ్గర నున్న జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణలో జరుగు 33 వ సంవత్సర క్రీడల దినోత్సవ కార్యక్రమంలో ఎంపి మాగుంట పాల్గొంటారు. అనంతరం రామనగర్ 6 లైనులో యన్.ఆర్. కె.యం.లాడ్జీ ఆవరణలో మయూరి మ్యారేజ్ బ్యూరో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అంబేద్కర్ భవనంలో మాజీ సైనికో ద్యోగులు నిర్వహించు నావీ దే ఉత్సవాలలో పాల్గొని అనంతరం ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

నేటి నుంచి వ్యవసాయ ప్రదర్శన

విశాలాంధ్ర-కురిచేడు : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సంయుక్తంగా నేటి నుండి 5వ తేదీ వరకు అగ్రిటెక్ 2022 వ్యవసాయ ప్రదర్శనను లాంఫామ్ గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని రైతులతో శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వివిఎస్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు అరికట్టాలి

విశాలాంధ్ర-పామూరు : పని ప్రదేశాల్లో మహిళలు వేధింపులకు గురికాకుండా ఉండేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రయివేట్ సంస్థలు తగిన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైసర్ దేవకృపావరం, ప్యారా లీగల్ వాలంటీర్ స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షులు ఎస్ కె.నాయబ్ రసూల్ అన్నారు. శుక్రవారం 2వ సచివాలయంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం పరిహారంపై అవగాహన కార్యక్రమం కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమం, స్వయం కృషి సేవాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైసర్ దేవకృపావరం పాల్గొన్నారు.

పేదలపై ప్రభుత్వ వైఖరి కక్షపూరితం

- టిడ్కోగృహాలు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి
- జగనన్న కాలనీలకు రూ.5 లక్షలు ఇవ్వాలి
- ఈనెల 5నుంచి అధికారులకు సీపీఐ మెమోరాండాలు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్ ప్రభుత్వం పేదల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. ఒంగోలు సమీపంలోని చింతల వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేదలు, అల్పాదాయ వర్గాలు, అట్టడుగు వర్గాలు టిడ్కో గృహాల కోసం గత 5,6 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాయన్నారు. రెండు సంవత్సరాల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు తదితర ప్రాంతాలలో టిడ్కో గృహాలను పరిశీలించామన్నారు. నాటి నుంచి నేటి వరకు టిడ్కో గృహాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. కనీస సౌకర్యాలైన రోడ్లు, విద్యుత్ వంటివి కల్పించలేదన్నారు. ఎక్కడ ఒక్క ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదు. జగన్ ప్రభుత్వం టిడ్కో నిర్మాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే టిడ్కో నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల పరిస్థితి కూడా యథా రాజా తథా ప్రజా అన్న తీరుగా ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు చొప్పున నివేశిత స్థలాల భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. పట్టణ ప్రాంతంలో సెంటు, గ్రామీణ ప్రాంతంలో ఒకటిన్నర సెంటు పంపిణీ చేసిందన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు కేటాయించడంతో లబ్ధిదారులు కేవలం బేస్ మెట్లు వేసుకొని వదిలేశారు అన్నారు. ప్రభుత్వం వెంటనే జగనన్న కాలనీలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.5 లక్షలతో పాటుగా ఇసుక, కంకర, సిమెంట్, ఐరన్ వంటివి ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో సంబంధిత అధికారులకు సిపిఐ ఆధ్వర్యంలో మెమోరాండాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అప్పటికి స్పందించని పక్షంలో ప్రత్యక్ష పోరాటానికి సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నంద్యాలలో అక్కడి ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ సిపిఐ పోరాటానికి ఎవరు వెళ్ళవద్దని తామే టిడ్కో గృహాలను ఇస్తామని మైక్ ద్వారా ప్రచారం చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వమే నేరుగా టిడ్కో గృహాలను లబ్ధిదారులు అందజేస్తే సిపిఐ పూర్తిగా సహకరిస్తుందన్నారు. కేవలం నంద్యాలలోనే కాకుండా విజయవాడ, ఒంగోలు, విశాఖపట్నం వంటి ప్రాంతాలలోనీ టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

బీజేపీ కండువా కప్పుకుంటే పవిత్రులు అవుతారా

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యర్థి పార్టీ నాయకులపై సిబిఐ, ఈడి వంటి సంస్థల చేత దాడులు చేయిస్తూ భయ భ్రాంతులకు గురిచేసి ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఇబ్బంది పెట్టేందుకే లిక్కర్ స్కామ్‌ను బిజెపి ప్రభుత్వం ముందుకు తెచ్చింది అన్నారు. బిజెపి కండువా కప్పుకున్న వారికి ఎటువంటి కేసులు లేకుండా చూస్తుందన్నారు. కెసిఆర్ కుమార్తె కవితపై కూడా లిక్కర్ స్కామ్ కేసులు బనాయించిందన్నారు. సిబిఐ దర్యాప్తు లోపా భూయిష్టంగా ఉందన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ఇప్పటికీ తేల్చలేక పోయిందన్నారు. పులివెందులలో పిల్లవాడిని అడిగినా వివేకానందను ఎవరు హత్య చేశారో చెప్తారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, కొద్దికాలం మంత్రిగా పనిచేసిన ముఖ్యమంత్రి బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఛేదించడంలో రాష్ట్ర ప్రభుత్వం, సిబిఐ పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. వివేకానంద హత్య కేసును తెలంగాణకు బదలాయించడం ముఖ్యమంత్రి జగన్ సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని, జగనన్న కాలనీలకు ఉచిత మెటీరియల్‌తో పాటు రూ.5 ఐదు లక్షలు గృహ నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు,ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి,రూరల్ మండల కార్యదర్శి గద్దల రవి, కొత్తపట్నం మండల కార్యదర్శి పి గోపి, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి నాగేంద్ర, సిహెచ్ లక్ష్మారెడ్డి, సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశ రావు, సుభాన్‌నాయుడు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

ఇనుప ర్యాంపులపై నడిచి వస్తున్న రామకృష్ణ

లబ్ధిదారులతో మాట్లాడుతున్న రామకృష్ణ

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న రామకృష్ణ

ఆర్మీ జవాన్లకు నివాళులర్పించిన ముత్తుముల

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలం లోని పూసలపాడు గ్రామంలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మరణించిన ఆర్మీ జవాన్లు మార్తాల శివ కోటేశ్వరరెడ్డి, కర్నాటి రామచంద్రారెడ్డిల మృతదేహాలకు శుక్రవారం గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సేవలందించే స్నేహితులు ఇరువురిని కోల్పోవటం చాలా దురదృష్టమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. నివాళులర్పించిన వారిలో మండల టీడీపీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఉన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ మంద సామ్సంన్ అన్నారు. మండలంలోని బొద్ది కూరపాడు గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం గ్రామంలోని పెద్ద చెరువు ఆయకట్టు రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ మంద సాంసన్ మాట్లాడుతూ గ్రామంలో రెండు చెరువుల ఆయకట్టు భూములు ఉన్నాయని పెద్ద చెరువు ఆయకట్టులో 350 ఎకరాల విస్తీర్ణంలో 200 మంది రైతులు సాగు చేస్తున్నారని వీరందరూ ఆసక్తి కనబరిచి గ్రామ సమైక్య సంఘాలుగా ఏర్పడినట్లయితే ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకోవడమే కాక సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పొందడం, పంటలను గిట్టుబాటు ధరలకు అమ్మడం, నష్టపరిహారం, రైతు భరోసా తదితర అన్ని రకాల ప్రభుత్వ పథకాలను సులభంగా పొందవచ్చని ఆయన తెలిపారు. రైతులకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ఎంపీటీసీ బాలకోటయ్య, మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీనివాసరెడ్డి, స్మార్ట్ సంస్థ ప్రతినిధి జి వీరాంజనేయులు, ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు అజ్మీర్, విఏహెచ్ బాలకోటిరెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, అడ్వైజరీ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

15లోగా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టకపోతే పట్టాలు రద్దు

కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 15వ తేదీ లోగా ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించకపోతే పట్టాలు రద్దు చేస్తామని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన కొత్తపట్నం మండలం అల్లూరు లో పర్యటించారు. స్థానిక లేఅవుట్ను ఆయన సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. తాను ఐదు నెలల క్రితం ఇదే లేఅవుట్కు వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే రూ.1.80 లక్షలకు అదనంగా లబ్ధిదారులు స్వయం సహాయక సంఘాలలో ఉంటే ప్రభుత్వం రూ.35 వేలు ఆర్థిక సహాయం చేస్తుందని, లబ్ధిదారులు ఎస్.సి., ఎస్.టి. సామాజిక వర్గాలకు చెందితే మరో రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు.. ఇళ్ల నిర్మాణ దశలను బట్టి బిల్లులను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు తెలిపారు. పునాదికి, నిర్మాణానికి అవసరమైన మట్టి, ఇసుకను కూడా లబ్ధిదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారుల్లో సగం మంది కనీసం బేస్మెంట్ వరకు నిర్మిస్తే ఈ లేఅవుట్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, త్రాగునీటి సదుపాయాలను శాశ్వత ప్రాతిపదికన కల్పిస్తామని చెప్పారు. ఇళ్లు కట్టుకోకుండా భవిష్యత్తులో ఈ స్థలాన్ని అమ్ముకోవచ్చన్న ఆలోచన ఉంటే విరమించుకోవాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. లబ్ధిదారులందరూ ఈ నెల 15వ తేదీలోగా బేస్మెంట్ వేయకపోతే ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.పమ్మురిపాలెం (అల్లూరు మెయిన్) ఎం.పి.పి. పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న బోధనను ప్రత్యక్షంగా పరిశీలించి, పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నించి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. ఇదే ప్రాంగణంలో చేపడుతున్న నాడు-నేడు నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యత విషయంలో రాజీ పడితే సహించబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అల్లూరు సచివాలయం-2 ను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా సేవలు అందిస్తున్న తీరుపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఆఫీసుకే పరిమితం కాకుండా గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పి.డి. పేరయ్య, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, కొత్త పట్నం ఎం.పి.డి.ఓ. విజయలక్ష్మీ, తహశీల్దారు రమణారావు, ఇతర అధికారులు ఉన్నారు.

చెట్టిచర్ల ఉప సర్పంచ్ మృతికి ఎమ్మెల్యే అన్నా నివాళి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని చెట్టిచెర్ల గ్రామ ఉపసర్పంచ్ చింతలపల్లి చెన్నకేశవులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి శుక్రవారం గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

పాస్ పుస్తకాలను అందజేసిన ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు మండల రైతుల పట్టాదారుల పాస్ పుస్తకాలను భూ హక్కుదారులకు హను మంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఆది నారా యణ, ఎంపీడీవో జీ.వీ.కృష్ణారావు పాల్గొన్నారు.

చర్చి తొలగించాలని బెదిరిస్తున్నారు..

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

విశాలాంధ్ర-చీరాల : గత ఐదు సంవత్సరాలుగా చిన్నపాటి ప్రార్ధన మందిరం కట్టుకొని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రార్ధనలు జరుపుకుంటున్నామని, ఇది చూసి ఓర్వలేని కొందరు ప్రార్ధన మందిరం ఇక్కడ నుంచి తొలగిచాలని లేదంటే దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని గత కొన్ని రోజులుగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, నా ప్రార్ధన మందిరానికి వచ్చే వారిని కూడా బెదిరిస్తున్నారని గతంలో చర్చి తలుపులను పగల కొట్టేందుకు ప్రయత్నించారని పాస్టర్ ఇజ్రాయెల్ అన్నారు. ఇపూరుపాలెం స్ట్రెయిట్ కట్ వద్ద గల బేరకా బ్రదరన్ క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి వద్ద ప్రజావేదిక, ఆంధ్రప్రదేశ్ ఐక్య క్రిస్టియన్ జెఏసి ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక, ఐక్య క్రిస్టియన్ జేఏసి నాయకులు గుమ్మడి ఏసురత్నం, పీటర్ రమేష్, శీలం రవిలు మాట్లాడుతూ లౌకిక రాజ్యం అయిన భారత దేశంలో భారతీయ పౌరులు తనకు నచ్చిన మతాన్ని ప్రచారం చేసుకోవచ్చని అన్నారు. ఈ విషయాన్ని చీరాల డి ఎస్పీ, ఎస్పీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పాస్టర్ ఇశ్రాయేలు కుటుంబానికి హని తలపెడితే దాడులకు ప్రయత్నిస్తున్న వాల్లే బాధ్యులౌతరని అన్నారు. పాస్టర్ ఇశ్రాయేలుకు ప్రజావేదిక, ఆంధ్రప్రదేశ్ ఐక్య క్రిస్టియన్ జేఏసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం కుమార్ చర్చి సంఘస్తుల్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల స్థాయి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రత్యేక అధికారి బి రవీంద్రబాబు (ఏపీ. ఏపిఎంఐపి) అన్నారు. ఈ సమావేశం ఎంపీడీవో కే కుసుమ కుమారి అధ్యక్షతన జరిగింది. స్థానిక మండల పరిషత్ సమావేశ శుక్రవారం మండల స్థాయి అన్ని శాఖల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై వారానికి, 15 రోజులకు, నెలకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసుకొని పథకాలు వివరాలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్ సత్యం, అధికారులు ఆర్డబ్ల్యూఎస్ ఏఇ మధుసూదనరావు, విద్యుత్ ఏఇ జేఘూరాజు, వైద్యాధికారిణి వి జ్యోతి, పశు వైద్యాధికారులు కాశిరెడ్డి, విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, సిహెచ్ఓ వెంకటరావు, ఏపీవో కే కొండయ్య, అంగనవాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా..?

టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన విమర్శ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం మూడున్నర సంవత్సరాల కాలంలో అభివృద్ధి ఎక్కడా అని మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) విమర్శించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమం శుక్రవారం మండలంలోని వెంగనగుంట, అగ్రహారం, రామాపురం గ్రామాల్లో జరిగింది. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కాని, కనిగిరి నియోజకవర్గంలో కానీ అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. అసలు అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ట్రిపుల్ ఐటి కాలేజీ, సోలార్, ఇంటింటికి మంచినీరు గత ప్రభుత్వం శంకుస్థాపన చేసినప్పటికీ నేడు వైసీపీ ప్రభుత్వంలో కక్షకట్టి ఆ కార్యక్రమాలను నిర్వీర్యం చేశాయని ప్రస్తుతం కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటీ కాలేజీ లేకుండా చేశారని ఆయన విమర్శించారు. ఇంటింటికి ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కరపత్రాలు పంచి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచక కార్యక్రమాల గురించి ఆ గ్రామాల్లో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పునుగుపాటి రవికుమార్, దేవండ్ల తిరుపతయ్య, షేక్ అబ్దుల్లా, మహబుబ్‌బాషా, యరగొర్ల మాలకొండయ్య, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, రాజు, చౌదరి, టీడీపీ కార్యకర్తలు, కనిగిరి నియోజకవర్గ మహిళా నాయకురాలు జె లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 4వ తేదీన ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని స్థానిక రీడింగ్ రూమ్ వద్ద గల ఘంటసాల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయఅధ్యక్షులు కోట వెంకటరెడ్డి మాట్లాడుతూ పద్మశ్రీ ఘంటసాల జయంతి డిసెంబర్ 4వ తేదీ సందర్భంగా శతాబ్ది గాయకుడు ఘంటసాల ఆంధ్రుల అభిమాన గాయకుడే కాక స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్రోద్యమంలో తెలుగుజాతిని మేల్కొల్పిన గీతాలు ఆలపించిన ఆయన శతజయంతి అంతర్జాతీయ ఉత్సవాలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో దేశ విదేశాలలో ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో 100 కేంద్రాలలో వివిధ రూపాల్లో దశల వారీగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి నిర్వహిస్తున్నామని గత నెల రోజులుగా అనగా నవంబర్ ఈనెల అనగా డిసెంబర్ నెలలలో విజయవాడ విశాఖపట్నం కాకినాడ రాజమండ్రి హైదరాబాద్ ఖమ్మం వరంగల్, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల్లో, ఛత్రీస్‌ఘడ్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలలో కూడా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు ఘంటసాల స్వరం తెలుగు వారి వరం ఆ వరాన్ని రానున్న తరాలకు ఘంటసాల సినీ స్వర్ణయగా సౌరభాలను ఘంటసాల పాటలు ద్వారా భావితరాలకు అందించారని ఆయన శత జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్నం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగేశ్వరమ్మ ఆల్ ఇండియా కళా రంగం ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు ఎస్ కే బాబు, జిల్లా కమిటీ సభ్యులు దేవరశెట్టి సింగయ్య, గుంటూరు సత్యనారాయణ, వి సాంబమూర్తి, కొప్పోలు వెంకటేశ్వర్లు, ఎస్.కె సిద్ధాంబి, చిట్టి తోటి బాబురావు, కనుమల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని సమస్యలనూ పరిష్కరిస్తాం

ప్రజాదర్బార్‌లో వరికూటి

విశాలాంధ్ర - శింగరాయకొండ : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అన్ని అర్జీలకు పరిష్కారం చూపిస్తామని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శింగరాయకొండ పంచాయతీలోని నాలుగు సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తిచేసిన ఆయన అనంతరం వచ్చిన అర్జీలపై అధికారులతో కలిపి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బహిరంగ సభలో ప్రజలు చెప్పిన సమస్యలపై తక్షణం స్పందించే విధంగా ఏర్పాట్లు చేశారు. అధికశాతం ఇళ్ళపట్టాలు, పెన్షన్‌లకు సంబంధించిన అర్జీలే అందాయి. మొత్తం 493 అర్జీలు అందగా అందులో అధికశాతం హౌసింగ్‌కు సంబంధించిన అర్జీలే కనిపించాయి. వాటికి తక్షణ పరిష్కారం చూపించాలని వరికూటి అధికారులను కోరారు. ఈసభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్లు మాత్రమే వేస్తూ పోయి అభివృద్ధి అని పేరు పెట్టారన్నారు. రోడ్లు వేసి లాభాలు ఆర్జించిన నాయకులు వాటికి అనుసంధానంగా డ్రయిన్‌లు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుతం సచివాలయాలకు కేటాయించిన నిధులతో సైడ్ డ్రెయిన్‌లు ఏర్పాటు చేయడానికి తాము ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. మరుగుదొడ్ల నిధులను మింగేసి టిడిపి నాయకులు పేద ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాలకు వినియోగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత వారికి లేదన్నారు. ఈకార్యక్రమంలో డిటి వెంకటేశ్వర్లు, శింగరాయకొండ సర్పంచ్ వనజ, ఇవోఆర్‌డి అంజలీదేవి, ఎఇలు, డిఇలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని కష్టాలు జగన్ వల్లే

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల
- విజయవంతంగా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజలతో మాట్లాడుతున్న దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టాలకు కారకుడు ముఖ్యమంత్రి జగన్ అని, సైకో పోవాలని, సైకిల్ రావాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఒంగోలు నియోజకవర్గంలో 3వ డివిజన్ బలరాం కాలిని నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వర్యులు దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 2కోట్లతో 3వ డివిజన్ నందు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగినది, కానీ ఈరోజు ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయకుండా అన్ని దోచుకోవటం, దాచుకోవడం తప్ప ఒక్క పని ఈ డివిజన్ లో చేశార అని ఈ వైసీపీ నాయకులను ప్రశ్నించడం జరిగినది. ఇంకా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తోంది, దీంతో రాష్ట్రంలో ప్రజలందరూ అష్టకష్టాలు పడుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరరావు, కామపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు పటాన్ మహమ్మద్ ఖాన్, సముద్రాలు, కొక్కిలిగడ్డ లక్ష్మి, షైక్ ముంతాజ్, షైక్ అరిఫా, మస్తాన్, అభిషేక్, డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్‌లో ఎంపీపీ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలోని జడ్పీ హైస్కూల్ పాఠశాలను శుక్రవారం మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల యొక్క వార్షిక ప్రణాళికలు, డైరీలు పాఠ్య ప్రణాళికలను పరిశీలించడం జరిగింది. అలానే మెనూ అమలు ప్రకారం మధ్యాహ్న భోజనంను పరిశీలించి కుకింగ్ ఏజెన్సీ వారికి ఎంపీపీ గాయం సావిత్రి తగు సూచనలు సలహాలు తెలియ జేయడమైనది. అలానే పాఠశాలలో ఉన్న టాయిలెట్స్‌లను తనిఖీలు చేసి శుభ్రంగా ఉంచాలని వారు తెలియజేశారు. అలానే పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని ఆ పాఠశాల సమస్యలను వెంటనే పై అధికారులకు తెలియజేసి పనులు పూర్తి చేపిస్తానని ఎంపీపీ గాయం సావిత్రి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఒంగోలు ఏడిఈ గాయం వినయ్ కుమార్‌రెడ్డి ఎంపీడీవో జీ.వి.కృష్ణారావు, ఇంజనీరింగ్ కన్సిలెంట్, ఏపీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొమరోలు : ఈ నెల మూడో తేదీ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండలంలోని పలు ప్రజా సమస్యలపై చర్చించి ఆ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని ఎంపీపీ అమూల్య చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొంటారని ఎంపీపీ అమూల్య అన్నారు.

గ్రామ వ్యవసాయ సలహాదారుల సమావేశం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సలహాదారుల సమావేశం నిర్వహించబడింది. ఇందులో భాగంగా మండలంలోని పుచ్చకాయలపల్లి రైతు భరోసా కేంద్రంలో జరిగినటువంటి గ్రామ వ్యవసాయ సలహాదారుల సమావేశం మండల వ్యవసాయ అధికారిని కే.బుజ్జీ బాయి పాల్గొనడం జరిగింది. ఆమె మాట్లాడుతూ నవంబర్ 28వ తేదీన విడుదల అయిన వైఎస్ఆర్ సున్న వడ్డీ పంట రుణాల లబ్ధిదారుల లిస్టులో ఉన్న అందరికీ డబ్బులు పడ్డాయా లేదా అని తెలుసుకున్నారు. 2022 ఖరీఫ్‌కి సంబంధించిన పంట నమోదు అంగీకారాలు అందరూ తీసుకోవాలని సూచించారు. అంతేగాక 2022 సంబంధించిన రబీ పంట నమోదు తొందర్లో మొదలవుతుంది కాబట్టి పంటలు వేసిన వారు రైతు భరోసా కేంద్రం నందు అప్లై చేసుకోవాలని తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు లాలు నాయక్, బోర్డ్ మెంబెర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి 5వరకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర-తాళ్లూరు : డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు గుంటూరులో జరిగే ఆధునిక వ్యవసాయ సాంకేతిక సదస్సు ప్రదర్శనను విజయవంతం చేయాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వివిఎస్ దుర్గా ప్రసాద్ అన్నారు. ఈ సదస్సులో వివిధ రకాల పంటలు, నూతన వంగడాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు డ్రోన్లు, మెట్ట వ్యవసాయంలో నూతన యాజమాన్య పద్ధతులు, సూక్ష్మ నీటి వినియోగం, తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి ఏర్పాటు చేసి వారికి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.

అయ్యప్ప స్వామికి జలాభిషేకం

విశాలాంధ్ర-తాళ్లూరు : నూతనంగా నిర్మించిన హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మూడవరోజు శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అయ్యప్ప స్వామి జలాభిషేకం నిర్వహించారు. వేద పండితులు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం

విశాలాంధ్ర-దొనకొండ: మండలాభివృద్ధికై అధికారులంతా కలిసి సమిష్టి కృషి చేద్దామంటూ డీపీఓ జీవీ నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశమై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు అధికారులు ఏయే సమస్యలను గుర్తించి ఎలాంటి పరిష్కారాలు సూచిస్తున్నారో తెలుసుకునేందుకు శుక్రవారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. హౌసింగ్, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జల జీవన్ మెషిన్, స్పందన, జగనన్న పాల వెల్లువ, శిశువులకు పౌష్టికాహారం, నాడు-నేడు, పరిపాలన బిల్డింగ్స్ పనులలో ప్రగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ సాంబశివరావు, సీడీపీఓ యం. పద్మావతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నివారిద్దాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : బాల్య వివాహాలను నివారించడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ సూచించారు. శుక్రవారం మండలంలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడానికి గ్రామాలలో అవగాహన అవసరమని అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని చూపించారు. సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ వెలిగండ్లలో ప్రజలకు బాల్య వివాహాలపై ఎప్పటికప్పుడు సూచనలు చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సిడిపిఓ అంజమ్మ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయటం వల్ల పిల్లలు ఎదుగుదల తక్కువగా ఉంటుందని తల్లి సరైన దృఢత్వం తగ్గి వయసు పెరిగే కొలది కొన్ని రకాల సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిలకల నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ డాక్టర్ ఎర్రబోయిన భారతి, సూపర్వైజర్ పార్వతి, ప్రాజెక్ట్ అసిస్టెంట్ శామ్యూల్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీఓ అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యనారాయణ, సుధాకర్ ఎన్నిక

విశాలాంధ్ర-పర్చూరు: ఏపీఎన్‌జీఓ పర్చూరు తాలుకా (పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు మండలాలు) ఉద్యోగుల ఎన్నికలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగాయి. ఎన్నికల అధికారులుగా కె.మంజేష్, ఎస్కేఎం షరీఫ్ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా పి.రోజ్‌కుమార్ విధులు నిర్వహించారు. ఏపీఎన్‌జీఓ సంఘం ప్రతినిధులను ఏకగ్రవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. నూతన సంఘం అధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, కార్యదర్శిగా తాళ్ళూరి సుధాకర్, కోశాధికారిగా సిహెచ్ ప్రేమ్‌చంద్‌ను ఎన్నుకున్నారు. అలాగే అసోసియేట్ అధ్యక్షులుగా కె.కుమారి, ఉపాధ్యాక్షులుగా బి.సురేంద్ర బాబు, జె.పద్మావతి, వీసిహెచ్ సుబ్బారావును ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శులుగా బి.ప్రేమ్‌కుమార్, కె.సత్య నారాయణ, షేక్ ఎంఎం రఫి, టి.వసంతవల్లిని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. సంఘంకు మద్దతుగా కేపీ దాసు, శివకుమార్, ఏడుకొండలు హజరైనారు. నూతన కమిటీకి బాపట్ల జిల్లా ఏపీఆర్‌ఎస్‌ఏ ప్రతినిధులు సిహెచ్ సురేష్, కూచిపూడి నెహ్రూబాబు, వాసుదేవరావు, ఇతర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపి, నూతన కమిటీని పూలమాలతో సత్కరించి వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కమిటీ ధన్యవాదములు తెలిపి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మూడు మండలాలలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఎన్నికలు ఎప్పుడు వస్తాయా..... ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని నాలుగవ వార్డులో ఇదేంకర్మ మన రాష్ట్రానికి రెండవ రోజు నిర్వహించారు. శివాలయం, కోనేరు బజార్‌లతో పాటు పలు వీధుల్లో కొనసాగింది. ఇంటింటికి పర్యటిస్తూ వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచక, అసమర్ధ పాలన గురించి ప్రజలకు వివరిస్తున్నారు. అదే రీతిలో స్థానికుల నుంచి పెద్ద స్పందన లభిస్తుంది. రాష్ట్రంలో పెంచిన నిత్యావసర వస్తువులు ఎక్కడ లేని విధంగా పెరగడానికి ఈ ప్రభుత్వ అసమర్ధ పాలనేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మౌలాలి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లిఖార్జున్, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, నాయకులు కందుల రామిరెడ్డి, రాము స్వామి, ఆలపల్లి శ్రీను, ఈవీఎల్ ప్రసాద్, వెలుగు గురవయ్య, రంగస్వామి పాల్గొన్నారు.

పెన్షన్ రూ.6 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వికలాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జాతీయ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ ను రూ.3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచాలని, వికలాంగుల హక్కుల చట్టం 2016ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బంజారు భూములలో వికలాంగులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కొత్తపల్లి. కిషోర్, ఆవుల శ్రీను, కురంగి శ్రీనివాసులు, చిలకల చిన్న పాలంకయ్య పాల్గొన్నారు.

కాలినడకన గుర్రప్ప స్వామి సన్నిధికి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బాదినేని పల్లి గ్రామం నుండి గుర్రప్ప స్వామి భక్తులు కాలినడకన పోరుమామిళ్ల మండలంలోని గుర్రప్ప స్వామి గుడికి పయనమయ్యారు. గత 11 సంవత్సరాలుగా గుర్రప్ప స్వామి మాల ధారణ చేసి ప్రతి సంవత్సరం ఇరుముడి సమర్పిస్తామని గుర్రప్ప స్వామి భక్తులు తెలిపారు. ప్రజలలో భక్తి భావం పెంచే గుర్రప్ప స్వామి ప్రవచనాలు ఎంతో అమూల్యమైనవని వారు చెప్పారు. కాలినడకన కొమరోలు నుండి పోరుమామిళ్ళకు చేరుకొని గుర్రప్ప స్వామి సన్నిధిలో ఇరుముడి సమర్పించి మొక్కలు చెల్లిస్తామని వారు అన్నారు. కొమరోలు మండల గుర్రప్ప స్వాములు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో అంతరాయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపు గళ్ళు ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ ఉపకేంద్రం ఏఈ జే. భూరాజు శుక్రవారం తెలిపారు. ఏఈ మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్‌లో పసుపుగల్లు ఫీడర్లో సాంకేతిక లోపం వలన విద్యుత్ అంతరాయం జరుగుతుందని గమనించి ఆ ఫీడర్‌లో ఉన్న వ్యవసాయ రైతులందరూ గమనించవలసినదిగా ఆయన కోరారు.

పండ్ల తోటల రైతులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తుందని ఆ పథకం ఏపీవో కే.కొండయ్య అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో శుక్రవారం రైతులు సాగు చేసిన పండ్ల తోటలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలు సాగు చేస్తున్నట్లయితే మూడు సంవత్సరాల పాటు తోటల పెంపకానికి నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆసక్తిగల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షేత్ర సహాయకులు నెలవారి వెరిఫికేషన్ యాప్ ద్వారా తోటల స్థితిగతులను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను గద్దె దించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆంధ్ర రాష్ట్ర ప్రజల కర్మను తొలగించుకునేందుకు సీఎం జగన్‌ను గద్దె దించి, ఇంటికి పంపాలని మాజీ మండల అధ్యక్షులు ప్రస్తుత ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాలకోటయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కారేంపూడి వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనా వెంగటయ్య, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాద్దానాపూడి సలోమాన్ రాజు, గోనా ప్రతాప్ కుమార్, వికలాంగుల మండల అధ్యక్షులు కాశిరెడ్డి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు సోమిశెట్టి సుబ్బారావ్, మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బైసాని మనోహర్, నాయకులు సండడి మస్తాన్‌రెడ్డి, కీసరి రమణారెడ్డి, తుమ్మా వెంకట రత్నం పాల్గొన్నారు.

పేలప్రోలు ట్రస్టు రూ.35వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న ఓ ముస్లిం కుటుంబానికి పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. హైదరాబాదుకు చెందిన అక్బర్ ఆలీ అనే యువకుడు అక్కడే హోటల్లో కుక్కుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కరోనా మహమ్మారి వల్ల ఉపాధి దెబ్బతిని కుటుంబంతో సహా ఒంగోలు వలస వచ్చారు. ఇక్కడ ఓ హోటల్‌లో పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు. హోటల్ దివాలా తీయడంతో పని లేక కుటుంబం జరగక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అతని పరిస్థితిని గమనించిన పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ సహాయంచేసేందుకు ముందుకు వచ్చింది. ఆర్థికంగా నిలబడేందుకు జీవనోపాధిని కొనసాగించేందుకు 35 వేల రూపాయల విలువ కలిగిన నూడిల్స్ తయారు చేసే బండిని ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ దగ్గర ఏర్పాటు చేశారు. ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా) చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, ట్రస్ట్ ప్రతినిధి మంచి నేని శ్రీనివాసరావు మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి' గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు : స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే గోడ పత్రికను శుక్రవారం మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరిలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, అవినీతి అరాచక పాలన సహకరిస్తూ ప్రశ్నించిన వారిపై దాడులు కేసులు పెట్టడం ఇదేం కర్మ రాష్ట్రానికి అని గ్రామ గ్రామాన ప్రజలు నిలచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, తెలుగు యువత అధ్యక్షులు పందిటి కిషోర్, టీవీ కే సుబ్బారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, కొలూరి కాజారాంతుల్లా, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, ఓరుగంటి సుబ్బమ్మ, మద్దిశెట్టి రమాదేవి, నరసింగు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీది ప్రజావ్యతిరేక పాలన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : నేడు శనివారం నుండి డిసెంబర్ 31 తేదీ వరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు కోరారు. స్థానిక టీడీపీ మండల పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి వాల్ పోస్టర్ ఆవిష్కరణ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరచి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని అన్ని రంగాలలో విఫలం చెందిందని దానిపై గ్రామాలలో జరుగు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి టీడీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసరావు, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటి తోటి నరసింహారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్ని మాధవి, మహిళ నాయకురాలు కొత్తపల్లి పద్మ, ఝాన్సీ, టిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లెళ్లమూడి వంశీకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పాతూరి సందీప్, నాయకులు, టీడీపీ నాయకులు ఎస్.కె మబ్బులు, పాపులూరు నారాయణ చౌదరి, అల్లా రాము పాల్గొన్నారు

రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

- ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : అధికార వైసీపీ అండదండలతో అద్దంకిలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా ఆగడాలను ఇక ఎంతమాత్రం సహించబోమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.మండలంలోని తిమ్మాయపాలెం గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమ తవ్వకాలు జరుపుతున్న జేసీబి యంత్రాన్ని స్థానిక తెదేపా నాయకులు,రైతులతో కలసి అడ్డుకొని బయటకు పంపారు.ఈసందర్భముగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గుండ్లకమ్మ పరీవాహక తీరంలో అనుమతికి మించి పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిగాయని పేర్కొన్నారు. నిర్ణయించిన ధర కంటే దాదాపు 3వేలు ఎక్కువ వసూలు చేస్తున్నారని, అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వుతూ చిన్నపాటి లోయల్లా దర్శనమిస్తున్న ఇసుక గుంతలే సాక్ష్యాలు అని ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.అధికారపార్టీ నేతలు రాత్రింబవళ్ళు టిప్పర్ల ద్వారా సుదూర ప్రాంతాలకు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు.నిర్దేశించిన ప్రాంతంలో కాకుండా గుండ్లకమ్మ తీరంలో ప్రభుత్వ భూముల్లోనే కాకుండా రైతుల వ్యవసాయ భూములను ఇసుకాసురులు వదలడంలేదని వైకాపా నేతలు కాలకేయులకు మించిపోయారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అద్దంకిలో ఇసుక మాఫియా అడ్డుఅదుపు లేకుండా అధికారులను భయభ్రాంతులకు గురి చేసేలా వేళ్ళూరుకు పోయిందన్నారు. ఇప్పటికైనా ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోకపోతే బాధితుల పక్షాన అండగా ఉంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని అధికార వైసీపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటి తీవ్రంగా హెచ్చరించారు.

10నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-రాచర్ల : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని ఆకవీడు గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణము నందు ఈ నెల 10వ తేదీ నుండి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన జెట్లు 8వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు 600 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 12,500 రూపాయలు అందజేస్తామని తెలిపారు. ఎవరి క్రికెట్ కిట్టు వారే తెచ్చుకోవాలన్నారు. మ్యాచ్ సమయానికి రాలేకపోతే క్రాస్ చేయబడుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు కూడా ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు 8639114848, 9347317930, 7093952399 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

సమగ్ర భూ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-జెవంగులూరు : సమగ్ర భూ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ శుక్రవారం మండలంలోని కోటపాడు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రిటిష్ వారు చేసిన సర్వేలో లోపాలు ఉన్నాయని, ఆ రోజు భూమి విలువ తక్కువ కాబట్టి ఇబ్బందులు లేవని, ఈ రోజు భూమి విలువ ఎక్కువ కనుక సెంటు భూమి కూడా చాలా విలువైనది. కాబట్టి కచ్చితమైన సర్వే అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొని సమగ్ర భూ సర్వే చేపట్టిందన్నారు. ఈ సర్వేలో భాగంగా జిల్లాలో 277గ్రామాలకు, 87గ్రామాలు సర్వే పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ సర్వేను 99.99 శాతం కచ్చితమైన ,5సెం. మీ కంటే తక్కువ తేడా మాత్రమే ఉంటుందన్నారు. రాబోయే కాలంలో గ్రామంలో సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వస్తుందని తెలిపారు. ఎవరికైనా ఇబ్బందులు, అనుమానాలు ఉంటే వాటిని పరిష్కరిస్తామని, అపోహ పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజక వర్గం ఇంఛార్జి బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతు కోటపాడు గ్రామంలో 540 దాకా పాస్ పుస్తకాలు అందచేస్తున్నమని, భూ సమస్యలకు ఈ సర్వే పరిష్కారం అవుతుంది అని అన్నారు. పొలం ఎలా ఉంటే అలా పాస్ పుస్తకంలో డ్రాయింగ్ వేసి కంప్యూటర్ పాస్ పుస్తకాలు ఇస్తున్నట్టు తెలిపారు. కోర్టు కేసులు ఉన్న భూమి తప్ప, మిగినవి మార్చి కల్ల పూర్తిచేయాలని తెలిపారు. ఆర్ డి ఒ సరోజినీ మాట్లాడుతూ రాష్ట్రంలో 1000కోట్లతో ఈ భూ సర్వే జరుగుతున్నట్టు తెలిపారు. సర్వే జరిగే టప్పుడు భూ యజమాని ఉంటే, ఏవైనా సమస్య తెలిపితే, అక్కడే సరి చేసి సర్వే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, జెడ్‌పిటిసి, వైసిపి నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని.. వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతుడి ఆచూకీ కనుగొనే పనిలో ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు.

భూ కబ్జాదారులను అరికట్టాలి

ఎస్సీలకు శ్మశాన వాటికను అనుమతించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని పెద్ద గోగులపల్లె గ్రామంలో ఎస్సీలకు స్మశాన వాటిక లేదని గతంలో ఉన్న తహాశీల్దార్‌కు ఫిర్యాదు ఇచ్చామని 450/3 గల సర్వే నెంబర్లో రెండు ఎకరాల ఉండగా ఆ భూమిని స్మశానవాటికి కేటాయించమని అప్పుడు ఉన్న తహాశీల్దార్‌కు ఇవ్వగా ఆ భూమిని ఎస్సీలకు స్మశాన వాటికి కేటాయిస్తామని అనడం జరిగింది. ఆయన బదిలీ అయి పోయారు. ఇదే అదును చూసుకొని ఏలూరి రాజేంద్రప్రసాద్ ఆ భూమిని కబ్జా చేయడానికి జెసిబితో చెట్లు తీస్తుండగా ఎస్సీ మాదిగ కులస్తులు అందరూ వచ్చి జెసిబిని ఆపడం జరిగింది. వాళ్ళు అడ్డుపడుతున్నంగా వాళ్లను కులం పేరుతో దూషించటం దుర్భాషలాడటం అక్కడ నుంచి వెళ్లిపోండి రా బెదిరించి పంపియటం జరిగింది. ఈ విషయమై ఆ గ్రామస్తులు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జేపీ రాజు దృష్టికి తీసుకురాగా శుక్రవారం ఆ గ్రామానికి పోయి విచారించి ఆ భూమి గతంలో స్వయంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోనే స్మశాన వాటిక కేటాయించామని అర్జీ ఇవ్వటం జరిగింది. కానీ ఇప్పుడు ఈ రాజేందర్ ప్రసాద్ అగ్రకులానికి చెందిన వారే వారిగా ఉండటం వారిని దుర్భాషలాడటం సబబు కాదు, ఈ భూమిని ఎస్సీ మాదిగ కులస్తులకే స్మశాన వాటిక కేటాయించేంతవరకు పోరాటం ఆగదని ఆయన అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

కార్పొరేట్ వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంత పేదలకు కార్పొరేట్ వైద్య సేవలతో దీటుగా ప్రభుత్వం అందిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ మాధవిలత అన్నారు. మండలంలోని బొప్పూడివారిపాలెం గ్రామంలో శుక్రవారం జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరాన్ని ఆమె పరిశీలించారు. మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత చదువులు చదివిన డాక్టర్లచే ప్రభుత్వ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇలాంటి వైద్య సేవలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ శిబిరంలో వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శంకరాపురం గ్రామంలో వైద్యాధికారి సక్రు నాయక్ 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇ ఎస్కె హుస్సేన్ బి, సిహెచ్ఓ మహబూబ్ సుభాని, గౌస్ నిసా, హెల్త్ అసిస్టెంట్ ఎస్కేయంయం సుభాని, సిహెచ్ఓ శశిరేఖ, ఏఎన్ఎం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

నల్ల తామర పురుగులపై అవగాహన

విశాలాంధ్ర-మార్టూరు : మండలంలోని వలపర్ల మరియు జంగమహేశ్వరపురం రైతు భరోసా కేంద్రాలలో శుక్రవారం మిరప పంటలో ప్రస్తుతం ఉధృతిగా ఉన్న నల్ల తామర పురుగుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ బి హనుమంత్ నాయక్ మాట్లాడుతూ మిరప రైతులు గత ఏడాదిన్నర కాలంగా ఈ నల్ల తామర పురుగుల ప్రభావంతో మిరప పంటలో పూర్తిగా నష్టం జరుగుతుందని, దానికి గాను రైతులు ముఖ్యంగా పంట మార్పిడి చేపట్టి ఇతర అనుకూలమైన పంటల సాగుకు వెళ్ళాలని కోరడం జరిగింది. విచక్షణా రహితంగా పురుగు మందుల వాడకం అనేది తగ్గించి జీవన శిలీంద్రాలు, జీవన ఎరువుల వాడకం పెంపొందించాలని కోరడం జరిగింది. పొలాల చుట్టూ రక్షక పంటగా జొన్న లేదా మొక్కజొన్న 4 వరుసలు వేయటం. రైతులు సామూహికంగా పసుపు మరియు నీలి రంగు జిగురు అట్టలు ఎకరానికి 40-50 వరకు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకోవడం ద్వారా తల్లి పురుగుల ఉద్రుతిని నివారించటానికి ఉపయోగ పడుతుంది అని తెలియజేయటం జరిగింది. రైతులు వాడే పురుగు మందులలో వేప నూనె అనేది కచ్చితంగా కలుపుకొని వాడాలని తెలియజేయటం జరిగింది. నల్ల తామర పురుగులకు చేలల్లో పెరిగే కలుపు మొక్కలు పిచ్చి దోస, తోటకూర, దువ్వెన బెండ, వాయ్యారిభామ, గడ్డి చామంతి వంటివి ఆశ్రయం కలిపిస్తు ఉంటాయని కనుకు పంట చేలల్లో కలుపు మొక్కలు పెరగకుండా ఎప్పటికీ ఎప్పుడు కలుపు తీసివేయడం చేయాలని కోరడం జరిగింది. అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడకూడదని, మొక్కలకు ఎరువులు కేవలం సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే అందచేయాలని తెలియపరచడం జరిగింది. వేసవిలో బాగా లోతైన దుక్కులు చేసి పొలాన్ని తయారు చేయడం ద్వారా వాటి అవశేషాలు తగ్గడం జరుగుతుందని, మొక్కలు అధిక సాంద్రత నాటడం వలన పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది కావున కేవలం 75×30 సెంటి మీటర్లు లేదా 75×45 సెంటి మీటర్లు దూరంలో నాటాలని కోరడం జరిగింది. తామర పురుగు వలన ఆకులు, పువ్వులు మరియు కాయలు అన్నిటిలో నష్టం జరుగుతుంది కాబట్టి లక్షణాలు కనపడగానే సోకినటువంటి కొమ్మలు త్రుంచి నాశనం చేయడం లేదా వెర్లతో సహా పెకిలించి చేనుకి దూరం గా పారేయడం చేయాలి. రసాయనిక పురుగు మందుల పిచికారి తగ్గించడం ద్వారా మిత్ర పురుగులు ఉధృతి పెంచడానికి అవకాశం ఉంటుందని తెలియజేయటం జరిగింది. నల్ల తామర పురుగులు కేవలం మిరప పంట మీదే కాకుండా ఇతర పంటలైన మామిడి, మునగ, టమోటా, చిక్కుడు, దొండ, బంతి, దోస, ధనియాలు, వాము, కాకర, పుచ్చ, బొప్పాయి, అలంకరణ మొక్కలు, మినుము, ప్రత్తి వంటి పంటల పై కూడా వాటి ప్రభావం చూపి నాశనం చేస్తాయని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్ పాల్గొనడం జరిగింది.

గనివానిపాడు సర్పంచ్ ఆధ్వర్యంలో ఫాగింగ్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని గనివానిపాడు పంచాయతీలో ఆ గ్రామ సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో రహదారులకున్న సైడ్ కాలవల్లో ఫాగింగ్ మిషన్ ద్వారా చేయించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలువలలో దోమల లార్వాలు దోమలనుమల్ని నివారించేందుకు సాగించేస్తున్నామన్నారు అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్మార్గ పాలన

ప్రజల నుంచి సమస్యలను నమోదు చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో దుర్మార్గమైన పాలన సాగుతుందని ప్రజలంతా ఇదేం కర్మని అను కుంటున్నారని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనంత దోచుకోవటం దాచుకోవటంలా ఉందని విమర్శించారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందని ఆరోపించారు. వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్ రెడ్డి గాలికి వదిలేసారని అభివృద్ధిని పూర్తిగా అటకెక్కించారని ధ్వజమెత్తారు. పేద మధ్యతరగతి ప్రజల జీవనం నిత్యవసర వస్తువులు పెరగటం వల్ల భారమైందని సామాన్యుడు బతికే పరిస్థితి లేదన్నారు. తొలుత కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నుంచి చింతలపాలెం వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీతో చింతలపాలెం చేరుకున్నారు. ఉగ్ర ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి వైసీపీ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు షేక్ ఫిరోజ్, తమ్మినేని సురేంద్ర, రహిమాన్, రీటా ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీ పాలనను తరిమికొట్టాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్రంలో దుర్మార్గపు వైసిపి పాలనను తరిమికొట్టాలని టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ అన్నారు. మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇంటికో జాబ్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని మాయ మాటలతో నిరుద్యోగులు నమ్మించి నట్టేట ముంచారు అని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెంచి ప్రజాజీవనాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. అలాగే ఒమ్మెవరం గ్రామ సర్పంచ్ పాలపర్తి బాలకోటి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం ప్రారంభం నుండి వైసీపీ పాలన గద్దె దిగేంతవరకు బిక్షాటన చేస్తానన్నారు అలాగే ప్రతి గడపకు వెళ్లి ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు పడుతున్న ఇబ్బందులను వాళ్లకు వివరించే బిక్షం ఎత్తుకుంటున్నారు రాష్ట్రానికే కాదు కర్మ గ్రామానికి కూడా అదే కర్మ పట్టిందన్నారు. సంత నూతలపాడు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు చాట్ల నారాయణ, బాపట్ల పార్లమెంట్ యస్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనువాసరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జెట్టి జానకి రామయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, నాగులుప్పలపాడు క్లస్టర్ ఇంచార్జిలు కాకర్ల వర ప్రసాద్, గుమ్మడి సాయిబాబా, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి సురేష్, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాచిన అశోక్ బాబు, మండల ఉపాధ్యక్షులు పీక బైరాగి, బాపట్ల పార్లమెంట్ టీసీ సెల్ అధికార ప్రతినిధి కే సేల్వం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు బాల్య వివాహాలను నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడు ప్రజలు కూడా తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నివారణపై ఐ.సి.డి.ఎస్., డి.ఆర్.డి.ఏ., మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బాలికా కనీసం 12వ తరగతి పూర్తి చేసేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుగకుండా సచివాలయ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా మహిళా పోలీసులకు విధులు కేటాయించామని అన్నారు. క్షేత్రస్థాయిలో సర్పంచి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేస్తున్నామని, బాల్య వివాహాల నిషేధ చట్టం పైనా అవగాహన కల్పిస్తున్నామని ప్రకటించారు. బాల్య వివాహాలలో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని, ఈ పరిస్థితిని మార్చేలా చర్యలు చేపట్టామని చెప్పారు. పని ప్రదేశాలలో, ఇళ్లలో మహిళలు లైంగిక హింసకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. లింగ వివక్ష చూపకుండా, బాల్య వివాహాలు చేయకుండా ఆడపిల్లను కూడా ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాను మహిళా సాధికారత జిల్లాగా మార్చడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ర్యాలీ అనంతరం చర్చి సెంటర్లో మానవహారంగా ఏర్పడి బాల్య వివాహాలను అడ్డుకుంటామని, ఈ దిశగా తమ వంతు పాత్ర పోషిస్తామని ఇందులో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి, డి.ఆర్.డి.ఏ. పి.డి. బాబూరావు, మెప్మా పి.డి. రవికుమార్, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధిని వదిలేసిన ప్రభుత్వం

- పువ్వాడి, బొల్లా విమర్శ

విశాలాంధ్ర-పామూరు : బూటకపు సంక్షేమ పథకాలతో ప్రజలను మాయ చేస్తూ అభివృద్ధిని గాలికి వదిలేసిన ప్రభుత్వాన్ని రానున్న 2024 ఎన్నికల్లో తరిమికొట్టాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పువ్వాడి వెంకటేశ్వర్లు బొల్లా మాల్యాద్రి చౌదరిలు మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి పరసుమల్లి ప్రభాకర్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, యారవ ప్రసాద్‌రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, షేక్ కాజా రహమతుల్లా, దేవరపు మాల్యాద్రి, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి కొణిజేటి సుభాషిని, ఓరుగంటి సుబ్బమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ రద్దు దారుణం.

విశాలాంధ్ర-మార్కాపురం : 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయటం దుర్మార్గం అని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా స్థానిక ఇస్లాం పేట సంస్థ కార్యాలయంలో మాట్లాడుతూ సంస్థ ప్రధాకార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ఇప్పటికే మైనారిటీ వర్గ ప్రజలు ఉపాధి లేక వచ్చే కొద్దిపాటి స్కాలర్ షిప్లతో చదువులు సాగిస్తున్న మైనారిటీ విద్యార్థులకు ఆ చదువులు కూడ అందకూడదనే దురాలోచనతో కేంద్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ రద్దు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, పట్టణ అధ్యక్షులు షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న అరవీటి శ్రీనివాసులు వరలక్ష్మిల కుమార్తె సురేఖ, శివరాం శ్రావణ్ కుమార్‌ల వివాహం సందర్భంగా గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముత్తుములను కలిసిన నేకునాంబాద్ టీడీపీ నేతలు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డిని బేస్తవారిపేట మండలం నేకునాంబాద్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం గ్రామంలోని పలు అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు యామ ప్రసాద్, దూదేకుల దస్తగిరి, గవ్వల నాగభూషి, సానే సుబ్బయ్య, మారాబత్తిని సుబ్బయ్య, మారాబత్తిని వెంకటేశ్వర్లు, తాటిమట్ల కోటేశ్వర రావు, నీసు మురళి, బాలబత్తిని వీర సుబ్బయ్య, దూదేకుల రోషయ్య, శీని శ్రీనివాసులు, దూదేకుల కాశి, వల్లెపు కాశిరావు, మరియు ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం

విశాలాంధ్ర-గిద్దలూరు : శుక్రవారం ఉదయం "హౌసింగ్ డే " సందర్భంగా గిద్దలూరు మండలం నరవ, పొదలకొండపల్లి సచివాలయములలో మండల పరిషత్ అధ్యక్షులు కడప లక్ష్మీ అధ్యక్షతన హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరిత గతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయమని, అన్ని రకాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఎంపీడీవో ఎ.వి.రంగనాయకులు, తహసిల్దార్ రాజా రమేష్ ప్రేమ్ కుమార్, ఏఈ హౌసింగ్ సత్యనారాయణ, ఏఈ పి ఆర్ వెంకటేశ్వర్లు, ఏపీఎం నరేష్, పంచాయతీ కార్యదర్శి భూతేశ్వరరెడ్డి, నరవ సర్పంచి బండి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హౌసింగ్ లబ్ధిదారులతో లేఅవుట్లో కూడా సమావేశమై సమస్యలను తెలుసుకొని తగిన సూచనలు ఇచ్చారు.

వైసీపీ నాయకులకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీలో గడపగడపకు వైసిపి 74వ రోజు శాసనసభ్యులు అన్నా రాంబాబు శుక్రవారం పాల్గొన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు ఆయన వివరించారు. అనంతరం వైసిపి నాయకులను వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుని, మాజీ ఎంపిపి కడప వంశీధర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వార్డు కౌన్సిలర్ సుహాసిని,పర్చూరి నాగేశ్వరావులను బాలు, వెంకట కేశ దుర్గ భవాని కుటుంబ సభ్యులు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వం వైసీపీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : గత మూడున్నర సంవత్సరాల జగన్ పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందోనని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు.అలానే టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమం శుక్రవారం హనుమంతునిపాడు మండల పరిధిలోని సాయంత్రం 5గంటల సమయంలో మిట్టపాలెం గ్రామంలో కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందని తిరుపతిరెడ్డి తెలిపారు.ఈ సందరర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలన్నీ ఆకాశాన్ని అంటాయని దీంతో కొనుగోలు చేయలేక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలానే వైసీపీ ప్రభుత్వం అభివ ృద్ధి పథంలో కాకుండా కక్షధోరణిలో నియంతృత్వ వైఖరితో పరిపాలన చేస్తుందని దీన్ని వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు.అలానే గతంలో ఎన్నడు లేని విధంగా అవినీతి, భూకబ్జాలు,పెరిగిపోయాయని తిరుపతిరెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరెడ్డి, శ్యామల వెంకటేశ్వర్లు, గురుకృష్ణ, మాసెపోగు ఎర్రయ్య, బ్రహ్మంగౌడ్, గాయం రామిరెడ్డి,కోటపాటి శేషయ్య,గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య, చీకటి వెంకటసుబ్బయ్య,గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, మాసెపోగు ఎర్రయ్య, ఎస్వీఆర్, సూరపురెడ్డి గోపాల్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు మరియు మిట్టపాలెం టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలను అందచేస్తున్న ఎంపీపీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు మండల రైతుల పట్టాదారుల పాస్ పుస్తకాలను భూ హక్కుదారులకు హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఆదినారాయణ,ఎంపీడీవో జీ.వీ.కృష్ణారావు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని స్థానిక శివాలయంలో శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళేశ్వరస్వామి దేవస్థానం నందు శుక్రవారం సుమారు 200 మంది అయ్యప్ప, శివ మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీఎస్‌పురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొమ్మినేని రమణయ్య శ్రీమతి రమాదేవి ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప మాలధారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఎస్‌పురం ఉప సర్పంచి పాములపాటి నరసయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని, ఎక్కడో అమెరికాలో ఉంటూ మన సీఎస్‌పురంపై ఉన్న ప్రేమతో స్థానిక శివాలయంలో ఉంటున్న అయ్యప్ప శివమాలధారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు మన్నేపల్లి రవికుమార్, మన్నేపల్లి సురేష్, ఇండ్ల సత్యం, నాయుడు, బోయన మహేంద్ర, కె నాగులు, కొండిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థినులకు బంగారు పతకాలు

విశాలాంధ్ర-కనిగిరి : మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెస్సార్ కళాశాల బాలికలకు ఇంటర్ విద్యలో విద్యలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు తొమ్మిది బంగారు పతకాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి వెంకటరెడ్డి శుక్రవారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ విభాగంలో జేనిగొర్ల సురేఖ (979) మార్కులు ,కోట సాయి దీప్తి (975) సిఇసి విభాగంలో పేరం నాగ సుష్మ 97 మార్కులతో బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో షేక్ నసీం (465)మార్కులు కళ్యాణి (465) వెంకట శిరీష(463)సయ్యద్ ఖతీజ (462) మాలిని (467) అశ్విని 450 మార్కులు సాధించడంతో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా విద్యార్థినిలకు బంగారు పథకాలు అందించడం జరిగింది.

నేడు మాజీమంత్రి శిద్దా నివాసంలో అయ్యప్పస్వామి, దుర్గ మాత అఖండ పడి భజన

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : 3వ తేదీ శనివారం సాయంత్రం 7 గంటలకు లాయర్ పేటలోని తమ నివాసంలో అయ్యప్పస్వామి, దుర్గా మాత అఖండ పడి భజన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. అఖండ పడి భజన, పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివస్వాములు, ఆంజనేయస్వాములు మరియు భవాని మాతలు అందరూ ఈ భజన కార్యక్రమంలో పాల్గొని భిక్షా మరియు స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి హరిహర సుతుని కృపకు ,దుర్గా మాత ఆశీస్సులకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో కోరారు.